


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 16 మే 2025 4 పేజీలు




### నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను
## మంజూరు చేయడం నిరంతర ప్రక్రియ
### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మార్కవట్, భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అదికారంలోకి రాకముందు ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కామారెడ్డి నుండి రాజంపేట వరకు తేది 18.3.2023 న పాదయాత్ర చేసిన సమయంలో నిరుపేదలైన ఇల్లు కూలిపోయిన చిట్యాల రాజమణి, బిక్కు నూరి లక్ష్మిలకు ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన పిమ్మట 28.1.2025 న స్పెషల్ కేసు కింద ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కేవలం ఇద్దరికీ మాట ఇచ్చి ముగ్గురికి బిక్కునూరి రేఖ శ్రీకాంత్‌లకు కూడా ఇల్లు కట్టిస్తామని తెలిపారు. శాసన మండలి ఎన్నికల కోడ్ రావడం వలన ఆలస్యమైందని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు అయిన తర్వాత తాను స్వయంగా లేదా వర్చువల్ ద్వారా గృహ ప్రవేశంనకు హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 3028 ఇండ్లు నిరుపేదలకు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎంపీడీఓ ఎలిజబెత్ రాణి, ఇతర శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీలో
## మహిళలకు పెద్దపీట
### - ఎల్లారెడ్డి నియోజకవర్గస్థాయి సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజక వర్గాలలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ముందుంటుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్మోహన్రావు అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మహిళా కాంగ్రెస్ పక్షాన క్షేత్రస్థాయిలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీల అమలును ప్రతి ఇంటికి చేరవేయాలని మహిళలకు సూచించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి మహిళలే పెద్ద అండ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తానని ఒంటరి మహిళలకు కాకుండా రాజు యువ వికాసంలో మహిళలకు చేయూతనిస్తామని ఆయన భరోసా కల్పించారు అంతేకాకుండా మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఆయన గుర్తు చేశారు గ్రామ గ్రామాన కమిటీలు వేసుకొని మహిళా మండల్ లో తమ గ్రామాల అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ఏ విషయంలోనైనా తన వద్దకు నేరుగా సంప్రదించవచ్చని ఆయన సూచించారు. మహిళలకు రాబోయే ఎన్నికల్లో అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన సూచించారు కేవలం కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ మహిళా (మిగతా 2లో)



### ఫిర్యాదుదారులకు పోలీసులపై
## పూర్తిస్థాయి నమ్మకం కలగాలి
### - పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించాలి
### - నెలవారీ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం రోజునపోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులపై అధికారులను ప్రశ్నించి కేసు ఫైళ్లను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యతైన వేగవంతమైన దర్యాప్తు జరగాలి, బాధితులకు త్వరగా న్యాయం అందాలి. సైబర్ (మిగతా 2లో)

### నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి
## తల్లీ కొడుకుల ఆత్మహత్య



**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి తల్లీ కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. గురువారం ఉదయం ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు వెళ్లిన వారు ప్రాజెక్టులోని నీటిలో మృతదేహాలు కనిపించడంతో ఆ సమాచారాన్ని నిజాంసాగర్ పోలీసులకు అందించారు. విషయం తెలుసుకున్న నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను (మిగతా 2లో)

## ఐదుగురు నిందితుల అరెస్ట్
### - 12 తులాల బంగారం, ఒక ట్రాక్టర్, 2 మోటర్ బైక్ ల స్వాధీనం
### - వివరాలు వెల్లడించిన సిపి సాయి చైతన్య

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**

జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్లే లక్ష్యంగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఐదుగురి నిందితులను ఆర్మూర్ డివిజన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి వద్ద నుండి సుమారు 12 తులాల బంగారం, రెండు మోటర్ బైక్‌లు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్లకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని సిపి వివరించారు. మహారాష్ట్ర జిల్లాలోని పొన్నాల గ్రామం బోకర్ తాలూకా నాందేడ్ జిల్లాకు చెందిన ఐదుగురు నిందితులు శ్రీనివాస్ సాహెబ్ రావు పితేవాడ్, గోరే కేశవ్ సరోడ్, పురుబాజీ బాలాజీ, రాజు అప్పారావు (మిగతా 2లో)



# ఐదుగురు నిందితుల అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

పితేవాడ్, నిర్మల్ జిల్లా తల్వాడ గ్రామానికి చెందిన ఎలిశెట్టి శ్రీనివాస్ లను అరెస్టు చేశామన్నారు. మరో ఇద్దరు నిందితులైన విజయ్, దండేవాడ్ బాబు పరారీలో ఉన్నారు వేరు కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నాందేడ్ జిల్లాకు చెందిన నిందితులు బతుకుదెరువు కోసం నిర్మల్ జిల్లాలోని మంజులాపూర్ గ్రామానికి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కూలి పని చేయక వచ్చే డబ్బులు ఖర్చులకు కుటుంబ పోషణకు సరిపోక దొంగతనాలకు అలవాటు పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. మహిళలను టార్గెట్ చేస్తూ బుల్లెట్ బైక్ పై తిరుగుతూ చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతు న్నారు. అదేవిధంగా ఆర్మూర్ ప్రాంతంలో రెండు దొంగతనాలు, ముప్కాల్ పిఎస్ పరిధిలో ఒక కేసు నమోదు కాగా, సారంగాపూర్ మండలంలో రెండు కేసులు, భైంసా మండలంలో ఒకటి, మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఇబ్రాన్ పల్లి మండలం లో దొంగతనానికి ప్రయత్నం, ఒక ట్రాక్టర్ ను దొంగతనం చేశారు. నిందితులు వరుస దొంగతనాలకు పాల్పడడంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

**ఆర్మూర్ పోలీసులకు అభినందనలు...**

**నిజామాబాద్ సిపి ఆదేశాల మేరకు** వరుస దొంగతనాలకు పాల్పడుతూ చైన్ స్నాచింగ్ చేస్తున్న దొంగల ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఆర్మూర్ డివిజన్ పోలీసులను సిపి సాయి చైతన్య అభినందించారు. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రత్యేక బృందం దొంగలను పట్టుకొని టార్గెట్ పూర్తి చేశారని కొనియాడారు. ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ముప్కల్ ఎస్సై రజినీకాంత్, ఆర్మూర్ హైడి పార్టీ సిబ్బంది అభినందించి వారికి రివార్డులను అందజేశారు.

## లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన

**సూర్య రాజంపేట**



రాజీవ్ యువ వికాసం పథకం కింద 800 లబ్ధిదారుల దరఖా స్తులు బ్యాంకు లో ఇవ్వడం జరి గింది.గురువారం సిబిల్ వెరిఫికేషన్ కొరకు శ్రీ జిల్లా డిపిఎం రమేష్ బాబు ఎస్బిఐ బ్యాంక్ రాజంపేట కు సందర్శించి బ్యాక్ మేనేజర్ తో మాట్లాడి గ్రౌండింగ్ చేయవలసిందిగా మేనేజర్ కి తెలియజేయడం జరిగింది. ఇప్పటివరకు 52 లబ్ధిదారుల యొక్క సిబిల్ వెరిఫికేషన్ ఆక్టివిటీ పైన ఇతర పథకాలు తీసుకున్నారా లేదా అని వెరిఫై చేసి లబ్ధిదారుల ఎంపిక చేసుకున్న జీవనోపాధి కార్యక్రమాలను గ్రౌండింగ్ చేయవలసిందిగా డిపిఎం గారు %ాదీ×% మేనేజర్ కి తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఏపిఎం సాయిలు.సంబంధిత సీసీ పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ప్రత్యేక సమావేశం..

**రాజంపేట సూర్య**



రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో కామారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ప్రత్యేక సమావేశాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. రాజంపేట గ్రామంలో జరుగుతున్నటు వంటి ఇందిరమ్మ ఇండ్ల గందరగోళంపై ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎవరు డబ్బులు వసూలు చేసినట్లు నిరూపణ జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డబ్బులు తీసుకున్నట్లు రుజువైతే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరా నడిపే రాదని అందరూ పార్టీ కోసం ఐక్యతతో పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నాయకత్వంలో పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కలిసికట్టుగా పనిచేసే స్థానిక ఎన్నికలలో తమ సత్తా చాటే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్యాకేజ్ 22 కు 23.15 కోట్ల నిధులు మంజూరు

**- నీటిపారుదల శాఖ సీఈ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈఓ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ ఈ మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజిలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీ కి తీసుకువెళ్ళడానికి ఆర్డీఓ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా ప్రారంభించి ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడా లని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్,,గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, బొజ్జ అంజయ్య పాల్త్య రాములు, పొట్టోళ్ల పోచయ్య,నిసార్ ఫాతిమా గౌస్, కొత్త కాపు పుష్పల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజాపండరి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దానబోయిన రాజారాం, గృహ నిర్మాణ శాఖ ఏఈ గంగ ప్రసాద్, కరోబార్ విట్టల్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ లంబాడి కిషన్, బాబాగౌడ్, ద్యానబోయిన కృష్ణ, లంబాడి రవి లతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒకరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

**సూర్య రెంజల్ :**

వరకట్న వేధింపులు కు పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని పేపర్ మిల్ (నీల) గ్రామానికి చెందిన బండారు కృష్ణవేణి అనే వివాహిత 2012లో హంగర్గ గ్రామానికి చెందిన బండారు సుభాష్ అనే వ్యక్తితో వివాహం కాగా, గతంలో కొన్ని రోజులు వరకట్న వేధింపులు వేధించి, రెండవ వివాహాన్ని కూడా చేసుకోవడంతో 2016 నుండి వేధింపులు ఎక్కువ కావడంతో, రెంజల్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, కోర్టులో విచారణ జరిపి అడిషనల్ జ్యుడీషియల్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ శివ సాయి, వ్యక్తికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు 1500 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డిటి సురేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పరిధిలోని పిఎసిఎస్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను గురు వారం డిటి సురేష్ తనిఖీ చేశారు, టిటిసి గండి మాసానిపేట్ ,లక్ష్మాపూర్ ఎల్లారెడ్డి, మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను డిటి సురేష్ తోపాటు మానిటరింగ్ ఆఫీసర్ నర్సింలు సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు పరిశీలించారు , అనంతరం డిటి సురేష్, మాట్లాడుతూ ప్రతిరోజు ఈ కొనుగోలు కేంద్రాలలో తూకం సరిగా వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు వర్షాల కారణంగా తొందరగా తూకం వేసి కొను గోలు కేంద్రాల నుండి రైస్ మిల్లకు తరలించాలని టిటి సురేష్ పలు సూచ నలు చేశారు ఈ కార్యక్రమంలో మైనిటరింగ్ ఆఫీసర్ నరసింహులు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఫిర్యాదుదారులకు పోలీసులపై పూర్తిస్థాయి నమ్మకం కలగాలి

(మొదటి పేజి తరువాయి)

మోసాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే "బ్లాక్ స్పాట్స్" గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా విజిబుల్ పోలీసింగ్ కొనసాగించాలి.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, జిల్లా లోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ హెచ్ ఓ లు మరియు సిబ్బంది హాజరయ్యారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి తల్లీ కొడుకుల ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

నీటిలో నుండి ఒడ్డుకు చేర్పించి మృతదేహాలను పరిశీలించారు.ఎస్ఐ శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన దార ప్రమీల (29), దార అక్షయ్(7) అనే తల్లి కొడుకులు నిజాంపేట్ మండల కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లి వస్తామని చెప్పి బుధవారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చి ప్రాజెక్టు 20 గేట్ల సమీపంలో ప్రాజెక్టులోని నీటిలో దూకి తల్లి కొడుకులు ఆత్మహత్య చేసుకు న్నారన్నారు. సంఘటన స్థలంలో నీటి ఒడ్డున చెప్పులు ఆధార్ కార్డులు ఉండడంతో ఆధార్ కార్డు లొ ఉన్న అడ్రస్ ఆధారంగా వారి కుటుం బీకులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఎస్సై శివకుమార్ మృతుల స్వగ్రామమైన మునిగే పల్లికి వెళ్లి వారి కుటుంబీకులతో వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. మృతు రాలి భర్త 20 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడని అప్పటినుండి మృతు రాలు మనస్థాపానికి గురై ఉందన్నారు. మృతురాలికి 12 సంవత్స రాల కూతురు నిహారిక ఉందన్నారు. కుటుంబంలోని తల్లిదండ్రులను, తమ్ముడిని కోల్పోయిన నిహారిక ఉంటరై అనాధగా మారింది. ఆ కుటుం బంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో మహిళలకు పెద్దపీట


(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షులు నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణ తో పాటు కుప్పిర్యాల గ్రామ విలేజ్ అధ్యక్షురాలు తోపాటు సుమారు 50 మంది కార్యకర్తలు కార్యక్ర మానికి హాజరైనట్లు వారు తెలిపారు. మదన్ మోహన్ రావు మహిళల పట్ల సానుభూతి చూపిస్తున్నందుకు మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఎల్లారెడ్డి అభివృద్ధి జరగాలంటే మదన నాయకత్వంలోనే అభివృద్ధి జరుగు తుందని పలువురు మహిళా కార్యకర్తలు అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు పది మండలాల మహిళలు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని బాయంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కండ్లపల్లి బాలయ్య,మాజీ ఎంపీటీసీ పచ్చింటి సాయిలు, చింతల సాయిలు, గుట్టమీద సాయిలు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,లింగంపేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు సుప్పాల రాజు,కుమ్మరి సాయిరాం,రాజు తదితరులు ఉన్నారు.



# మే 20వ తేదీన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి సిపిఐ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వతీగ సమ్మెను మే 20వ తేదీన విజయవంతం చేయాలని అలాగే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ మాట్లాడుతూ. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని అదేవిధంగా ఈ 20 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనము 60 జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని అలాగే 18 జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని అనేకసార్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిన కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగిస్తున్నారని



కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకే పని ఇవ్వాలని కార్మికుల శ్రమదోపిడికి గురవుతున్నారని కార్మికుల యొక్క రోజువారి కొన్ని కారణాలవల్ల రానివారి డబ్బులు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు డబ్బులు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మిగిలిపోతున్నాయని ప్రభుత్వమే అవుట్ సోర్సింగ్ కార్మికుల గా లేదా థర్డ్ సెక్షన్ కార్మికులుగా కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటే కోట్లాది రూపాయలు కార్మికుల డబ్బులు మిగులుతాయని ప్రభుత్వానికి వారన్నారు అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని లేదా 65వ ప్రకారం 21000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట తప్పి కేవలం 15 వేల 600 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎలాంటి జీవో లేకుండా 11000 కార్మికులకు 3000 రూపాయలు పిఎఫ్ ఈఎస్ఐ పేరుతో అదనంగా వెయ్యి రూపాయలు కాంట్రాక్టర్ కండ్ల కనపడ్డట్టుగా కార్మికుల శ్రమను దోచుకుంటున్నాడని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు పని ఇచ్చి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని కార్మికుల కనీస ఎనిమిది గంటలు మాత్రమే పనిచేయించాలని పని భారాన్ని తగ్గించాలని కార్మికులకు కనీస జాతీయ సెలవులు ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మరియు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ జిల్లా కోశాధికారి ఎండి రఫీ కామారెడ్డి ప్రభుత్వ పట్టణ అధ్యక్షులు సందీప్ ఆసుపత్రి కార్మికులు ఖై రత్ అలీ భాస్కర్ రజిత లక్ష్మి జమున నాగమణి వాసవి ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలకు భూమి పూజలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్, మల్లు పల్లి, బాగిర్తి పల్లి, పెద్దమల్ల రెడ్డి గ్రామాలలో గురువారం పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డిలు మాట్లాడుతూ నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు చెల్లిస్తుందని, ప్రజా పాలనలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పిస్తున్న ట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి సొంతింటి కల నెరవేరుస్తున్నందున ఆయా గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ పై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, పట్టణ దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలయంలో గత కొంతకాలంగా ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్నాయని, గత నెల 22వ తేదీన ఆలయ హుండి లెక్కింపులో డబ్బులు తస్కరించిన ఘటనలో ఎలక్ట్రిషన్ ను సస్పెండ్ చేశారని, కాగా మొదటి ముద్దాయి అయినా ఆలయ ఈవో పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హుండీ లెక్కింపు సమయంలో ఆలయ ఈవో ప్రమేయం లేనిదే దొంగతనం జరగలేదని, ఆలయ ఈవో ప్రమేయంతోనే దొంగతనం జరిగిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆలయ ఈవో శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్మల రామ చంద్రం,శామ్మర్తి రాజు, ద్యాగాల కిరణ్, ప్రసాద్, మల్లేశం, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ఓ దినపత్రిక విలేఖరి సత్యం గత నెల రోజుల క్రితం మృతి చెందడంతో, బాధితుడి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి బాధిత కుటుంబ సభ్యులకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరుపేదల పట్ల సేవ భావంతో ఉండి తమ వంతుగా సహాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబ పరిస్థితిని తెలుసుకొని తనవంతుగా నిత్యవసర సరుకులు అందజేసిన పురం రాజమౌళికి రుణపడి ఉంటామని మృతుడి భార్య మంజుల చెప్పారు

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని - సెల్ టవర్ ఎక్కి నిరసన

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం లోని మల్లారం గ్రామానికి చెందిన ఎం. సాయులు అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు రాలేదని గురువారం ఉదయం సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసాడు. ఇందిరమ్మ ఇంటికి అన్ని ఆర్యతలు ఉన్నాయని, ముందుగా ఇల్లు కోసం అతను భేస్మెంట్ వరకు కట్టుకోవడం జరిగింది. అధికారులు అనర్యతగా ప్రకటించడంతో మల్లారం గ్రామములోని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఫోన్ లో అక్కడ ఉన్న స్థానిక నాయకులతో మాట్లాడి ఎం. సాయులు అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతోసెల్ టవర్ నుంచి దిగడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు స్థానికులు కృత్జ్ఞతలు తెలిపారు.

## చిల్లర్గి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య పిట్లం**



పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం (హైదరాబాద్) సుశీల నేత్రాలయ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేసుకున్నారు.అవసరమైన వారికి కంటి అద్దాలను,మందులను సుశీల నేత్రాలయ వైద్య సిబ్బంది అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను త్వరిత గత్తిన తూకం వేసి వెంటనే మిల్లులకు తరలించాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



వరి ధాన్యం పంటను త్వరితగతిన తూకం వేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురు వారం సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి ధాన్యం సేకరణ త్వరగా చేపట్టాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం ను త్వరగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ సదాశివ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, తహసీల్దార్ గంగాసాగర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష.

**సూర్య - మోపాల్**

డ్రంకన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నగరంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 32మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారికి కౌన్సిలింగ్ చేశారు. అనంతరం గురువారం సెకండ్ క్లాస్ మెజిస్టేట్ ఎదుట హాజరు పరచగా ఇద్దరికి ఒక రోజు, ముగ్గిరికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. 27మందికి జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారని ఏసీపీ వివరించారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

**- మాజీ విడిసి చైర్మన్**

**సూర్య- బిక్కనూర్**



ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతు న్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో అందించాలని మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నరసారెడ్డి సంబంధిత అధికారుల కు సూచించారు. నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని, గతంలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, సంబంధిత అధికారులు మొదట తనిఖీలు నిర్వహించాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి రైతులకు పంటలపై అవగాహన కల్పించాలన్నారు.

## ఈపాస్ మిషన్లు అందజేత

**- జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలోని 360 మంది ఎరువుల విక్రేతదారులకు, ఎరువుల దుకాణ దారులకు ఈపాస్ మెషిన్లు ఎల్వో స్థానంలో, ఎల్ వన్ స్థాయి మిషన్లు జిల్లా కలెక్టర్ఆశీష్ సర్వన్ చేతుల మీదుగా గురువారం రోజున పంపిణీ చేయడం జరిగింది Lo1 మిషన్లు జూన్ 2024 నుండి పనిచేయవు కనుక డీలర్లందరూ L1 ఈపాస్ మిషిన్లు వాడవల్సిందిగా డీలర్లను ఆదేశించడం జరిగింది L1 ఈపాస్ మెషిన్లు డెబిట్ కార్డ్ స్వైపింగ్ ద్వారా చెల్లింపులు చేసి కొనవచ్చును ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ L1 ఈపాస్ మెషిన్లు మారి వాటిని వాడాలని అనుసంధానంగా ఈపాస్ మెషిన్ల ద్వారా మాత్రమే ఎరువులను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ఏ డి ఏ లు ఏవోలు జిల్లాలోని ఎరువుల డీలర్లకు ఈపాస్ మెషిన్లను ఇచ్చిన ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు ఆర్ఎం పి తెలంగాణ సీడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## - సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి - రైతులు సుస్థిర ఆదాయం పొందాలి

**సూర్య మాక్లూర్**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక యందు ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమం ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం. సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు పంట ను చీడ పీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. పొలం లో లింగాకర్షక బుట్టలను అమర్చడం, పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచుకొని పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని, పంటలలో అవసరం మేరకు మాత్రమే నత్రజని ఎరువులను వేసుకొని పంట సాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. పద్మ, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు



విత్తనం మరియు పురుగుమందులకు సంబందించిన రసీదులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని అదేవిధంగా పంట మార్పిడి చేసుకోవాలని తెలిపారు. ఎం. ప్రశాంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్, రుద్రూరు, పంట కి సాగు నీరు అవసరం మేరకు అందించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు, అధిక రసాయనాల వాడకం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యల ను గురించి వివరించారు. ఏ డి ఏ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ రైతులు రైతులు తప్పనిసరిగా వేసవి దిక్కులు చేసుకోవాలని పంటపై వేప సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని అదేవిధంగా విత్తనాన్ని మరియు మందులను కొన్న తర్వాత వాటికి సంబంధించిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా రైతులు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా పశు వైద్యాధికారి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం లో ఉన్నటువంటి సదుపాయాలను ఉపయోగించుకోవాలని రైతులను కోరారు, అదేవిధంగా పశు వైద్యాధికారి ఉమామ రైతులకు పశు సంపదలో కలిగేటువంటి వివిధ రకాల వ్యాధులు మరియు తీసుకోవలసిన నివారణ చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, విత్తన అధికారి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తన రకాల్ని ఎంపిక చేసుకొని ఆథరైజ్ డీలర్ నుండి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బూరోళ్ల అశోక్, ఏ.ఎం.సీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు- మహేందర్, అమూల్య, ఉమాదేవి, దివ్య, రాజు నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# 20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## - వామపక్ష కార్మిక సంఘాల పిలుపు

**సూర్య ఆర్మూర్**

నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20 న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వామ పక్షాల నాయకులు కోరారు. ఆర్మూర్ పట్టణంలోని సిపిఐ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకుడు ఆరెపల్లి సాయిలు, సిఐటియు నాయకుడు వెంకటేష్, ఐఎఫ్టియు నాయకుడు శివాజీలు మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని




ఆరోపించారు. మరో విధంగా ఆదాని అంబానీల ఆస్తులు కుప్పలుగా పెరుగుతుంటే బ్యాంకుల్లో వారు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తూ శ్రమను నమ్ముకున్న కార్మికులను రోడ్డు పాలు చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లాంటి నినాదాల పేరుతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే, పోస్టల్, విమానయాన లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ చేతుల్లో పెడుతున్నారని పేర్కొన్నారు. కానీ సామాన్య మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని ఆగ్రహించారు. రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్లయ్య, శ్రీను, భూమన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

**సూర్య మోర్తాడ్**

భూభారతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం భూముల సర్వే పై ఆసక్తి గల వారికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తహసిల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ సుజాత కోరారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ద్వారా గురువారం విడుదల చేసిన ప్రకటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సర్వేయర్ శిక్షణ కోసం ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 17 లోపు మీసేవ కేంద్రాలలో అర్హత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రకటనలో కోరారు. భూభారతి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగానే ఆసక్తి గల వారికి ల్యాండ్ సర్వేయర్లుగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 50 రోజులపాటు శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి లైసెన్స్ కూడా ఇవ్వబడుతుందని ప్రకటనలో స్పష్టం చేశారు. అందువల్ల ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, తెలిపారు. 100 రూపాయలు రుసుము చెల్లించి, దరఖాస్తులను మీ సేవ కేంద్రాల ద్వారా పొంది, ఆన్లైన్లో సబ్మిట్ చేయాలన్నారు. శిక్షణ రుసుము వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులకు గాను 2 వేల 5 వందలు, బీసీలకు 5 వేల రూపాయలు, ఓసీలకు 10 వేల రూపాయల శిక్షణ రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అభ్యర్థులు ఉపయోగించుకోవాలని ప్రకటనలో తహసిల్దార్ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని జంగంపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ లబ్దిదారుల ఇళ్ల కు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి భూమి పూజ నిర్వహించారు అనంతరం రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జంగంపల్లి గ్రామంలోని నిరుపేదల సొంత ఇంటి కల ను కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నెరవేరుస్తున్న తరుణంలో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారనీ ఆమె అన్నారు గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయారుకానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి. అని అన్నారు అందులో భాగంగా జంగంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎంపీడీవో అతినారపు ప్రకాష్ మంజూరు పత్రాలు అందజేసారు ఈకార్య క్రమం లో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, హౌసింగ్ అధికారులు, గ్రామా మాజీ సర్పంచు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష.

**సూర్య - మోపాల్**

డ్రంకన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నగరంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 32మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారికి కౌన్సిలింగ్ చేశారు.

# రక్తదానంతో మానవత్వాన్ని చాటుతున్న రవి

**-పాముకాటు బాధితునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకు చెందిన రవి 37 వ సారి పాముకాటు బాధితుడికి సకాలంలో ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అందజేసి మానవత్వాన్ని చాటడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన రవి ప్రతి సంవత్సరం 4 సార్లు రక్తదానం చేయడంతో పాటుగా, ప్లేట్ లెట్స్ అవసరం అయినా కూడా బాధితులకు అందజేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. రక్తదాత రవి ని స్ఫూర్తి గా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

# అడవి లింగాల గ్రామంలో భూమి పూజ చేసిన గ్రామ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్లకు గురువారం అడవి లింగాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలీస్ నాగరాజు భూమి పూజలు నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజను నిర్వహించినట్లు ఆయన తెలిపారు పేదలకు పెన్నిధిగా మారిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబ్ధిదారులు జేజేలు పలికారు, అడవి లింగాల గ్రామస్తులకు అన్ని రకాలుగా ఎమ్మెల్యే మదన్మోహన్రావు అండదండలు ఉంటాయని పోలీసు నాగరాజు తెలిపారు అనంతరం ఎంపీడీవో అతినారపు ప్రకాష్ నిరుపేదలకు మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో,పంచాయతీ సెక్రెటరీ శంకరయ్య , అడవి లింగాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలీస్ నాగరాజు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు , యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

**సూర్య లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట గ్రామంలో గురువారం ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కమ్మరి రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయిని రాములు,కాంగ్రెస్ నాయకులు బుర్ర జనార్ధన్ గౌడ్, గుర్రం కిష్టయ్య, బాలయ్య, కాశీరాం, సాయిలు, కాశీరాం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డి గ్రంథాలయానికి దాతల సహకారంతో కుర్చీలు వితరణ



**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని శాఖా గ్రంథాలయం కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాఠకుల కోరిక మేరకు ఎల్లారెడ్డి గ్రంథాలయానికి దాతల సహకారంతో 15 ఎస్ టైప్ కుర్చీలు ఐదు రేటింగ్ చైర్స్ 15 ప్యాడ్స్ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పాఠకుల కోరిక మేరకు శాఖ గ్రంథాలయం కు అందజేయడం తో పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు .

# చిల్లర్గి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య పిట్లం**

పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం (హైదరాబాద్) సుశీల నేత్రాల య సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేసుకున్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలను,మందులను సుశీల నేత్రాలయ వైద్య సిబ్బంది అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.